క్లుప్తంగా

కొర్విచెడ్ మాజీ సర్పంచ్ మృతి


వడ్డే చంద్రప్ప(ఫైల్)

బషీరాబాద్: కొర్విచెడ్ మాజీ సర్పంచ్ వడ్డే చంద్రప్ప(82)ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. చంద్రప్ప ఉమ్మడి పంచాయతీగా ఉన్న కొర్విచెడ్ గ్రామ సర్పంచ్‌గా మూడు పర్యాయాలు హ్యాట్రిక్ సేవలు అందించారు. ఆయన మృతి పట్ల ఎంపీపీ కరుణ, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు సునీత, శోభారాణి, బీఆర్ఎస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతాపం తెలిపారు. సోమవారం ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

వైస్ చైర్‌పర్సన్‌కు ఆశీర్వచనం


వాణిశ్రీని సన్మానిస్తున్న కిట్టుస్వామి కుటుంబ సభ్యులు

కొడంగల్: కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ వాణిశ్రీ యాదవ్‌ను పురోహితుడు కిట్టుస్వామి ఆదివారం ఆశీర్వదించారు. కిట్టుస్వామి నివాసానికి వెళ్లిన వాణిశ్రీను వారి కుటుంబ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌రావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రజా ప్రతినిధినని చిన్నచూపు

ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రాంలాల్‌నాయక్

కుల్కచర్ల: తాను లంబాడ జాతికి చెందిన వ్యక్తిని కావడంతోనే ప్రొటోకాల్ పాటించడం లేదని.. అభివృద్ధి కార్యక్రమాలకు తనకు ఆహ్వానం అందించలేదని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రాంలాల్‌నాయక్ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తన పరిధిలోని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు, శంకుస్థాపనలకు ఆహ్వానం అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి

మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు

శంకర్‌పల్లి: పంట పెట్టుబడి సహాయం కోసం కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు, గతంలో నమోదు చేసుకొని రైతులు రైతుబంధు, రైతుబీమా పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతు బంధు సహాయం కోసం మండలంలోని పర్వేద, మహాలింగపురం, ఎల్వర్తి, మోకిల గ్రామాల్లోని రైతు వేదికల్లో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. కాగా, రైతు బీమా దరఖాస్తులను 15వ తేదీ నుంచి ప్రారంభించడం జరుగుతున్నారు.

'ఉపాధి కూలీల పట్ల నిర్లక్ష్యం తగదు'

కొందుర్గు: ఉపాధి హామీ కూలీల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య ఆరోపించారు. గత వారం రోజుల క్రితం జిల్లేడ్ చౌదరిగూడ మండలం ఇంద్రానగర్‌లో ఉపాధి పనులు చేస్తూ గ్రామానికి చెందిన సత్యమ్మ ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగింది. ఈ సందర్భంగా ఆదివారం సీపీఐ, బీకేఎంయూ నాయకులు ఆమెను పరామర్శించారు. అనంతరం జంగయ్య మాట్లాడుతూ.. కాలు విరిగిన సత్యమ్మను నేటికి అధికారులు పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సత్యమ్మ కాలుకు శస్త్ర చికిత్సకు అయ్యే ఖర్చులు భరించడంతో పాటు ఆమె కాలు పూర్తిగా నయమయ్యే వరకు ప్రతిరోజు ఉపాధి కూలీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, నాయకులు చిన్నయ్య, కిశోర్ పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

చేవెళ్ల: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గం నాయకులు వసంతం, డీసీసీ మాజీ అధ్యక్షుడు పి.వెంకటస్వామి అన్నారు. మండల పరిధిలోని అంతారంలో గ్రామంలో వెంకటేశ్‌బాబు క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో వికారాబాద్ జిల్లా, పూడూర్ మండలం, కుత్బుల్లాపూర్ జట్టు విజేతగా నిలువగా అంతారం జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత, రన్నరప్ జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడాప్రతిభను వెలికి తీసేందుకు ఈ టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బి. ఆగిరెడ్డి, రాములు, పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతలు

ఐదు కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డుపై అడుగడుగునా గుంతలు పడ్డాయి. రోడ్డుపై ఎగిసిపడే దుమ్ముతో ఎదురుగా వచ్చే వాహనాలు సైతం సరిగా కనపడక ఇబ్బంది పడుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణించే వారు అనారోగ్యంతో ఆస్పత్రులకు, వారి వాహనాలు పాడై షెడ్డుకుపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

- అధ్వానంగా కమాల్‌పూర్-బాగాయిపల్లి మార్గం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు


బాగాయిపల్లి సమీపంలో రోడ్డు దుస్థితి


నాగసముందర్ గేటు సమీపంలో దెబ్బతిన్న రోడ్డు

యాలాల: మండల పరిధిలోని కమాల్‌పూర్ నుంచి బాగాయిపల్లి వరకు ఉన్న సింగిల్ రోడ్డు గుంతలమయమైంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణమంటే వాహనదారులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కమాల్‌పూర్ నుంచి బాగాయిపల్లి వరకు సుమారు 5 కిలోమీటర్ల దూరంలో అడుగడుగున గుంతలు ఏర్పడ్డాయి. దీంతో తరుచూ ఈ మార్గంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆర్అండ్‌బీ పరిధిలోకి వచ్చే ఈ రోడ్డును అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

డబుల్ రోడ్డు ఎప్పుడో.!

కాగా తాండూరు నుంచి కమాల్‌పూర్ గేటు వరకు డబుల్ రోడ్డు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి రాస్నం వరకు సింగిల్ రోడ్డు, బాగాయిపల్లి చౌరస్తా నుంచి ముద్దాయిపేట వరకు డబుల్ రోడ్డు సౌకర్యం ఉంది. కాగా తాండూరు నుంచి బాగాయిపల్లి, ముద్దాయిపేట మీదుగా నగరానికి వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. అయితే కమాల్‌పూర్ నుంచి బాగాయిపల్లి వరకు దెబ్బతిన్న సింగిల్ రోడ్డుతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎదురుగా వచ్చే వాహనానికి సైడ్ ఇచ్చే క్రమంలో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ సమస్య వర్షాకాలంలో మరింత ఎక్కువ గా ఉంటుంది. దీనికి తోడు సింగిల్ రోడ్డు సైడ్ బర్మ్ లు పూర్తిగా కోతకు గురి కావడంతో బైక్ ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సత్వరమే స్పందించి రోడ్డు మరమ్మతు లేదా కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నిత్యం ప్రమాదాలు



కమాల్‌పూర్ నుంచి బాగాయిపల్లి వరకు గుంతలమయమైన రోడ్డుతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. వర్షాకాలంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి.

– లక్ష్మీకాంత్‌రెడ్డి, కమాల్‌పూర్

ఆర్థికసాయం అందజేత

కొడంగల్ రూరల్: మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు పాత కొడంగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బోయిని రామప్ప ఆదివారం అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పీసీసీ మెంబర్ మహ్మద్ యూసుఫ్, కౌన్సిలర్ శంకర్‌నాయక్ మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, బుగ్గప్ప, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకుంటాం

దోమ: పేదలకు ఎలప్పుడు అండగా ఉంటామని డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాకొండ గ్రామంలో మజ్జిగ వెంకటయ్య కుమారుడు అభిషేక్ కింద పడి తలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి స్థానికుల ద్వారా బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు బద్రి, రాంచంద్రయ్య, మైపాల్, రాజు, రాములు, వెంకటయ్య, సంతోశ్, సంజీవ్‌కుమార్, గోవర్ధన్, రాఘవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి చికిత్సకు 'కేఎస్ఆర్' సాయం

ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి

దోమ: మండల కేంద్రంలోని బోయిని చంద్రబోస్ కూతరు సాయిదీక్షిత కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతోంది. విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి ఆదివారం బాధితుల ఇంటికి వెళ్లి చిన్నారి పరిస్థితిని తెలుసుకున్నారు. పుట్టుక నుంచే చిన్నారి ఆరోగ్యం ఇబ్బందికరంగా ఉంటుందని, వివిధ ఆస్పత్రులు తిరిగిన ప్రయోజనం కలుగలేదని తల్లితండ్రులు ఆయనకు వివరించారు. మెరుగైన వైద్యం అందించేందుకు సహకరించాలని కోరారు. దీంతో ఆయన వారికి రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు నర్సింలు, మణికంత, ఆంజనేయులు, శ్రీకాంత్, శ్రీశైలం, శ్రీను, నర్సింహులు, యాదగిరి, హరీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


సాయిదీక్షిత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న శరత్‌కుమార్ రెడ్డి

హనుమాన్ ఆలయాభివృద్ధికి విరాళం

కుల్కచర్ల: మన ఆచార సాంప్రదాయాలను మనమే పరిరక్షించుకోవాలని బీజేపీ నేత, కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రాంనగర్ పంచాయతీ గోప్యానాయక్ తండా పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయాభివృద్ధికి ఆయన రూ.30వేల విరాళం అందించారు. అనంతరం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కేఎన్‌పీఎస్ నూతన కమిటీ

కొడంగల్ రూరల్: కుల నిర్మూలన పోరాట సమితి (కేఎన్‌పీఎస్) మండల మహాసభలను పట్టణంలోని షాదీ ఖానాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.అభినవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంజి, ఉపాధ్యక్షుడిగా ఎం.కాశప్ప, ప్రధాన కార్యదర్శిగా ఎం.మహేశ్, సహాయ కార్యదర్శిగా జి.బసంతు, కోశాధికారిగా అశోక్, సభ్యులుగా పి.వెంకటప్ప, బి.ఆనంద్, పి.బందెప్ప, పి.ఫకీరప్ప, భీమప్ప, డి.వెంకటప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేఎన్‌పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అలివేలు, జిల్లా అధ్యక్షుడు ఏ.చంద్రప్ప, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎం.లక్ష్మీనారాయణ, మహబూబ్‌నగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బి.కృష్ణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంఘీభావం ప్రకటిస్తున్న కేఎన్‌పీఎస్ నాయకులు

నేడు విద్యుత్ విజయోత్సవాలు

కొడంగల్ రూరల్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించనున్న విద్యుత్ విజయోత్సవాలను జయప్రదం చేయాలని ఏడీఈ కె.నవీన్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణ శివారులోని రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో ఉదయం 10గంటలకు ప్రారంభం కానున్న విజయోత్సవాలకు జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమానికి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జయరాజ్, డివిజనల్ ఇంజనీర్ భానుప్రసాద్, కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాల విద్యుత్ సిబ్బంది పాల్గొంటారని చెప్పారు.

వినియోగదారులు హాజరవ్వాలి

దౌల్తాబాద్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం విద్యుత్ సంస్థ విజయోత్సవ సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు ఏఈ మహిపాల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉచిత విద్యుత్ అందుకుంటున్న రైతులు, ఎస్సీ, ఎస్టీలు, వడ్రంగి రజక వినియోగదారులు ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు. కొడంగల్‌లోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాలులో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పెద్ద ఎత్తున తరలిరండి

దోమ: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించే విద్యుత్ విజయోత్సవాన్ని వినియోగదారులు విజయవంతం చేయాలని ఏఈ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్‌లో నిర్వహించే ఈ విజయోత్సవ కార్యక్రమానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాలలోని ప్రజలు, రైతులు హాజరవ్వాలని పిలుపునిచ్చారు.

ఘనంగా మాజీమంత్రి జన్మదిన వేడుకలు


ధారూరు: రఘువీరారెడ్డికి కేక్ తినిపిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి

ప్రసాద్‌కుమార్‌కు శుభాకాంక్షల వెల్లువ

అనంతగిరి: మాజీమంత్రి ప్రసాద్‌కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం వికారాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆయన అనంతగిరిగుట్ట శ్రీ అనంతపద్మనాభస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన అభిమానులు ర్యాలీ నిర్వహించి గజమాలతో సత్కరించారు. అనంతరం తన నివాసం వద్ద అభిమానులు. నాయకుల, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు కిషన్ నాయక్, రత్నారెడ్డి, జాఫర్, అయూబ్ అన్సారీ, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ధారూరు శుభం ఫంక్షన్ హాల్‌లో..

ధారూరు: మండల కేంద్రంలో ఆదివారం మాజీమంత్రి ప్రసాద్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలను ధారూరులోని శుభం ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి కేక్ కట్‌చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచారు. ప్రసాద్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకులు మహ్మద్ బాబాఖాన్, మల్లారెడ్డి, రాజేశ్వర్, టి.మల్లేశం, ఎల్.అశోక్, నారాయణ తదితరులు పాల్గొన్నరు.


అనంతగిరి: ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రసాద్‌కుమార్

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో విశ్వాసం

- ఘనంగా సురక్ష దినోత్సవం
- చట్టాలపై అవగాహన కల్పించిన పోలీసు అధికారులు

బషీరాబాద్: తెలంగాణ పోలీసింగ్ దేశంలోనే ఉత్తమంగా ఉందని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం బషీరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ సురక్ష దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో, పట్టణాల్లోని బస్తీలల్లో భారీ ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం షీ టీమ్స్ బాగా పనిచేస్తున్నాయన్నారు. సాంకేతికతను ఉపయోగిరచడంలో మనమే టాప్‌లో ఉన్నామని వివరించారు. ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామ్‌రెడ్డి, సర్పంచ్ ప్రియాంక, రైతు సమితి మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.


బషీరాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

100కు డయల్ చేయండి

దౌల్తాబాద్: తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం పోలీస్‌శాఖ వారు పోలీస్ సురక్ష వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవర్‌ఫసల్‌వాద్, బాలంపేట గ్రామాల్లో ప్రజలకు పోలీస్ శాఖ వారి సేవలను సీఐ శంకర్ వివరించారు. గ్రామాల్లో ప్రజలు ఏదైనా అత్యవసర సమయంలో 100 డయల్ చేయాలని, బ్లూకోట్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మహిపాల్, ఎస్ఐ రమేష్‌కుమార్, సర్పంచ్ మల్లీశ్వరి, నాయకులు తదితరులన్నారు.

పోలీసుల సేవలు అభినందనీయం

దోమ: ప్రజలతో స్నేహపూర్వక విధానం, సమర్థవంతమైన సేవలను అందిస్తున్న పోలీసుల కృషి అభినందనీయం సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ సురక్ష దినోత్సవ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ విశ్వజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రంలో పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మయ్య ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ యాదయ్యగౌడ్, హెడ్ కానిస్టేబుల్ భీంరెడ్డి, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి

పూడూరు: వాహనాలు నడిపేప్పుడు జాగ్రత్తలు పాటించాలని చన్గోముల్ ఎస్ఐ గిరి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జేకే ఫంక్షన్‌హాల్‌లో సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. హెల్మెట్ తప్పక దరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. సర్పంచ్ వినోద్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు మస్రత్ ఆదిల్, మాజీ సర్పంచ్ సాయిలు, డీసీసీ ఉపాధ్యక్షుడు అజీంపటేల్, నాయకులు నర్సింలు, వీరన్న, జాహెద్, దయానంద్, గౌస్ పటేల్, బాలమణి, యూసూఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

చట్టాలను గౌరవించాలి

కొడంగల్: చట్టాలను, న్యాయాన్ని ప్రతీ ఒక్కరు గౌరవించాలని ఎస్ఐ రవిగౌడ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పోలీసులు పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ రవిగౌడ్ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, డయల్ 100, హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కొడంగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అనంతగిరి: దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఎర్రవల్లి గ్రామంలో ఆదివారం వికారాబాద్ పోలీసులు సురక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ శ్రీను మాట్లాడుతూ సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ నాగరాజు, ఎస్ఐ సత్యనారాయణ, సర్పంచ్, పలువురు నాయకులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సేవలపై అవగాహన సమావేశాలు

యాలాల: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ పోలీసులు సేవలందిస్తున్నారని తాండూరు రూరల్ సీఐ రాంబాబు అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో యాలాల ఎస్ఐ అరవింద్‌కుమార్‌తో కలిసి సీఐ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ పోలీసులు నేటి తరానికి అనుగుణంగా టెక్నాలజీని వినియోగించుకుంటూ శాంతి భద్రతలను కాపాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

ప్రజల్లో విశ్వాసం వచ్చింది

తాండూరు రూరల్: శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారని కరన్‌కోట్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కోటబాసుపల్లి, కరన్‌కోట్ గ్రామాల్లో సురాక్షా దినోత్సం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఫ్రెండ్లీ పోలీస్‌తో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోటబాసుపల్లి సర్పంచ్ నాగర్జున, కరన్‌కోట్ ఉప సర్పంచ్ హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి

పెద్దేముల్: పోలీసులకు ప్రతీ ఒక్కరు సహకరించాలని పెద్దేముల్ ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మంబాపూర్, పెద్దేముల్ గ్రామాల్లో పోలీస్ శాఖ అధ్వర్యంలో సురక్షా దినోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎస్ఐ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతలు, బాల్య వివాహాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమ్మ, ఎంపీడీఓ లక్ష్మప్ప, ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజల్లోనే బ్లూకోట్ సిబ్బంది

పరిగి: ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామని ఎస్ఐ విఠల్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నస్కల్ గ్రామంలో బ్లూకోట్ విభాగం పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణా, ఐటీ విభాగం, షీటీం తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ, రైతుబంధు మండల కోఆర్డినేటర్ రాజేందర్, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


దౌల్తాబాద్: దేవర్‌ఫసల్‌వాద్‌లో జెడ్పీటీసీ మహిపాల్


కొడంగల్: ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రవి గౌడ్


తాండూరు రూరల్: కరన్‌కోట్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి


యాలాల: లక్ష్మీనారాయణపూర్‌లో అవగాహన కల్పిస్తున్న సీఐ, ఎస్ఐ

పల్లెల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యం

పీసీసీ కార్యదర్శి శంకర్

షాద్‌నగర్: పల్లెలు అభివృద్ధి సాధించినప్పుడే దేశం ప్రగతిపథంలో పయనిస్తుందని పీసీసీ కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని పుల్చర్లకుంట తండావాసుల దాహార్తిని తీర్చేందుకు శంకర్ తన సొంత ఖర్చు రూ.2.60 లక్షలతో మినరల్ వాటర్ ఫిల్టర్, రూ.70వేలతో వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. ఆదివారం మినరల్ వాటర్ ప్లాంటు, వీధి దీపాలను ఆయన ప్రారంభించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తండాలను కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిందన్నారు. కానీ, తండాల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. అనంతరం తండావాసులు వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, సుదర్శన్, శ్రీశైలం, నర్సింలు, శేఖర్, తండావాసులు రాజునాయక్, సంతోష్ నాయక్, తావుర్యానాయక్ పాల్గొన్నారు.

వేద పాఠశాల అభివృద్ధికి విరాళం

మండల పరిధిలోని కిషన్‌నగర్ శివారులో గల శ్రీకాశీ జగద్గురు వేద ఆగమ పాఠశాల అభివృద్ధికి శంకర్ రూ.1.25లక్షలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బస్వం, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీశైలం, నర్సింలు, శేఖర్, అశోక్, నవీన్, గణేష్‌రాథోడ్, యాదయ్య, మాణిక్‌భాషా, రాజు పాల్గొన్నారు.

కరాటేతో శారీరక, మానసిక దృఢత్వం

కేశంపేట: మానసిక, శారీరక దృఢత్వం కరాటే ఇస్తుందని వారియర్స్ కరాటే ఇంటర్నేషనల్ ఫౌండర్ పల్లె బాలీశ్వర్ అన్నారు. మండలంలోని కొండారెడ్డిపల్లిలో బ్లాక్‌బెల్టు పోటీలను గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 100 మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా ఆదివారం 40 మందికి బ్లాక్‌బెల్టులను ప్రదా నం చేశారు. ఈ సందర్భంగా బాలీశ్వర్ మాట్లాడుతూ... కరాటే వల్ల తమను తము రక్షించుకుంటామనే ధీమా వస్తుందన్నారు. కరాటేలో విద్యార్థినులు చొరవ చూపడం అభినందనీయమన్నారు.